# తెలుగు నాటక చరిత్ర

## పూర్వరంగం

**1. ప్రాచీన ఆంధ్రదేశంలో ప్రదర్శక కళారూపాల ప్రాచుర్యం : క్రీ.శ. 1వ శతాబ్దం**

**ఎ) హాలుని గాథాసప్తశతి :** మహారాష్ట్ర ప్రాకృతంలో రాసినా తెలుగునాటి ప్రభువు కనుక తెలుగు జీవితాన్ని చాలాసార్లు తప్పెటమోతలతోను, మద్దెల దరువులతోను పోల్చాడు.

బి) **నాట్యశాస్త్రం :** 2nd c. B.C. - 2nd c. A.D.
13వ అ. 'ప్రవృత్తి వివరణం' లో ఆంధ్రులు దాక్షిణాత్య ప్రవృత్తి – "బహు నృత్త–గీత–వాద్య–లలితాభిమాన ప్రియులు".
17వ అ. ఆంధ్రి అనే విభాష.
28వ అ. ఒక రాగము (జాతి).

**సి) అభినయదర్పణం :** నందికేశ్వరుడు – 3వ శ. అన్ని ప్రతులూ తెలుగులోనే ఉన్నాయి.

2. **నాగార్జునకొండ ఆరుబయలు**

**రంగస్థలం 300 A.D :** కొండ కింద ఆరుబయలు రంగస్థలం కొండ మీద హారతి – అధిష్ఠాన దేవత (Rome) – బుద్ధుని కథలను నాటకంగా – సోపానాకృతిలో ఉన్న పీఠ పంక్తి – ప్రవేశ మార్గానికి కుడివైపున బెంచీలు. వాటి మీద త్రిరత్న గుర్త (బుద్ధి, ధర్మం, సంఘం – వీటికి సంకేతం) కొన్ని ఆసనాల మీద పేర్లు ఉన్నాయి. ధనిక ఆసన – రంగస్థలం మధ్యలో స్తంభాల గుర్తులు. వాటి మీద దీపాలు అమర్చేవారు. దీర్ఘచతురస్ర ఆకారం. ఇటుక రాతి కట్టడం (Bricks). సీతాబంగి, రాంఘర్ ఆరుబయలు రంగస్థలాలకు భిన్నంగా ఇది అంతా ఆరుబయటే

దీర్ఘచతురస్రం : 1. ఇటుకరాయితో చేసిన సోపానాకృతి, పీఠపంక్తి. 2. నటక్షేత్రం (Acting area), 3. నటక్షేత్రానికి దారి.

**డి)** 3వ శతాబ్దం – 11వ శతాబ్దం మధ్యకాలంలో ఉన్న నృత్య, నాట్య చరిత్ర తెలియదు. అమరావతి, నాగార్జునకొండ శిధిలాలలో అవుతున్నవి తప్ప – శాసనాలు కూడా.

ఇ) **చాళుక్యులు** : గుణగ విజయాదిత్యుడు (848–92) గాంధర్వ విద్యా ప్రవీణ బిరుదు. నట్టువరాలైన చెల్లమ్మకు అత్తిలి గ్రామంలో భూదానం. రెండవ అమ్మరాజు కూడా.

**రాజరాజు, నన్నయ్య** : "ఉదాత్త రసాన్విత కావ్య నాటక క్రమములు పెక్కు చూచితి" నన్నయ భారతంలోని "అవతారిక" – నాటకంలోని నాందీ – ప్రస్తావనల రూపంలో ఉంది. సముద్ర వర్ణనంలో ఘనరసపాత్ర శోభిత రంగ రమ్యంబైన దాని…" అంటాడు.

నన్నెచోడుడు కుమారసంభవంలో – నృత్య సంగీత ప్రశస్తి చేశాడు.

**పాల్కురి సోమనాథుడు :** బసవ పురాణం – సంగయ్య కథలో గణిక లాస్య నృత్యం. శివుడు ప్రత్యక్షమై తాండవ లక్షణాలు చెప్పడం. నాటక ప్రశంస కూడా–

**కరమర్ధినూరూర సిరియాలు చరిత**
**ప్రస్తుతోక్తుల గద్య పద్య కావ్యముల**
**విస్తారముగ చేసి వినుతించువారు**
**నటుగాక – సాంగ, భాషాంగ, క్రియాంగ**
**వటునాటకంబుల నటియించువారు**

**పండితారాధ్య చరిత్ర** : ఎన్నో నాటక – నృత్య సంబంధి వర్ణనలు. కంబ సూత్రముల బమ్మలాట.

చీరె మరుగున బమ్మలాట, గారడీ, గంధర్వ యక్ష విద్యాధర విశేషణములు, బహురూపకాలు, ఖండగతి నాటకము, సాంగ నాటకము.

**కాకతీయులు** : గణపతి దేవుని (1199–1261) గజ సైన్యాధ్యక్షుడు జాయప : నృత్త రత్నావళి. మూలంలో లేని అనేక నృత్యాలు – దేశీ నృత్యాలు.

తిక్కన నాటకీయత.

రెండవ ప్రతాపరుద్రుని కాలంలో విద్యానాధుని అలంకార శాస్త్రం.

రెండవ ప్రతాపరుద్రుడు ఉషారాగోదయం, యయాతి చరితం రాశాడట!

రావిపాటి త్రిపురాంతకుడు 'ప్రేమాభిరామం' రాస్తే వల్లభామాత్యుడు 'క్రీడాభిరామం'.

తెలుగులో లభ్యమవుతున్న తొలి నాటకం వీధి!!

గోవింద మంచన శర్మ, కామమంజరి – టిట్టిభసెట్టికి ఆ వూరి విశేషాలు – లభ్యమవుతున్న మొదటి తెలుగు నాటకం క్రీడాభిరామం.

**రెడ్డి రాజుల కాలం** : పెదకోమటి వేముని (1324–53) ఆస్థానంలో విద్యాధికారి. ఎన్నో నృత్య సంగీత వర్ణనలు – 'యక్షగాణ సరళి' ని

కీర్తింతురెర్ద్దాని కీర్తి భీమేశ్వర పురాణం. రాచకొండ ప్రభువు రెండవ సింగభూపాలుడు "రసార్ణవ సుధాకరము" (బులుసు వారి అనువాదం) నాట్య లక్షణాలను వివరించాడు : రంజనోల్లాసం, రసికోల్లాసం, భావనోల్లాసము – కొండవీటి ప్రభువు కుమారగిరి రెడ్డి – వసంతోత్సవాలు – వసంతరాజీయం.

**మధ్యయుగంలో కావ్యానుకృతి పొందిన సంస్కృత నాటకాలు :**

| | | |
|---|---|---|
| రాజశేఖరుడు | – | విద్ధిసాలభంజిక 14వ శ. |
| మంచన | – | కేయూరబాహు చరిత్రము 14వ శ. |
| త్రిపురాంతకుడు | – | ప్రేమాభిరామము 14వ శ. |
| వల్లభామాత్యుడు | – | క్రీడాభిరామం 14వ శ. |
| కాళిదాసు | – | అభిజ్ఞాన శాకుంతలము 15వ శ. |
| పిల్లలమర్రి పినవీరన | – | శృంగార శాకుంతలము 15వ శ. |
| కృష్ణమిశ్రుడు | – | ప్రబోధ చంద్రోదయం 15వ శ. చివర |
| నంది మల్లయ, ఘంట సింగన | – | ప్రబోధచంద్రోదయం 15వ శ. చివర |
| జయదేవుడు | – | ప్రసన్న రాఘవం 16వ శ. |
| ఐద్దుచర్ల చినతిమ్మయ | – | ప్రసన్నరాఘవ నాట్యప్రబంధము 16వ శ. |
| మురారి | – | |
| బిజ్జుల తిమ్మ భూపాలుడు | – | రాఘవం 17వ శ. |

**ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం** : మూలంలో మాదిరిగా అంక విభజన ఆరంభంలో ప్రస్తావన. దానిలో నాందీ పద్యాలు. నాంద్యంతాన సూత్రధారుడు వర్ణించినట్లు (కవి చెప్పినట్లు) కృతిపతి వంశం నటి–సూత్ర–సంభాషణ. నాటకంలో వలె అర్థోపక్షేపకాలు, నాందీ ప్రస్తావనలు, పాత్ర ప్రవేశ

నిష్క్రమణలు, అభినయాంశాలు యధాతథంగా. వచన భాగం స్వల్పం.

**నాట్య ప్రబంధ:** : నాట్య నాటక ప్రబంధము (మేలట్టూరు)

మేలట్టూరు వేంకట రామశాస్త్రి

**ఆంధ్ర నాటక పరిణామ చరిత్రలో** : మొదటి దశ – స్వతంత్ర తెలుగు కావ్యాలుగా

రెండవ దశ – నాటక లక్షణాలు + సంస్కృత సంప్రదాయ లక్షణాలు (క్రీడాభిరామం)

మూడవ దశ – నాట్య నాటక లక్షణాలు + ప్రబంధ కావ్య రచన

**జానపద నాటకాలు** : గేయ కథనాలలో నాటకీయత

బొమ్మలాట – సూత్రం బొమ్మలాట / తోలు బొమ్మలాట

పగటి వేషాలు

నాటక భజన, చిరతల రామాయణం, వాలకం

యక్షగానం – తూర్పు భాగవతం, కూచిపూడి భాగవతం చిందు భాగవతం

వీధి నాటకం, బయలాట, లేపాక్షి రామాయణం

**నాటకాభావానికి కారణాలు** :

1. దేశ, మత, సాంఘిక పరిస్థితులు :
   వైదిక మతోద్ధరణం – చంపూ కావ్యం
   వీరశైవం – ద్విపద
2. అనూదిత కావ్యాలు: శ్రీనాథుడు – శృంగార ప్రధానం
3. కవులకు ఇష్టమైన కావ్యాలు
4. నాటక లక్షణాలకు లక్ష్య, లక్షణాలు రెండూ రావు
5. నాటకాలు ప్రదర్శన అవసరం – ఆ సాధన సంపత్తి లేదు
6. నటులకు సంఘంలో గౌరవం లేకపోవడం
7. ఆంధ్రులకు పద్యం మీది మక్కువ
8. నాటకానికి సహకారి గద్యం – గద్య వికాసం జరగకుండా నాటకాలు రావు

9. వాడుక భాష కావ్యాలకు నిషిద్ధం – గ్రామ్యాలు, వాడుక భాష వాడడం ఇష్టం లేదు. కనుక రూపకాలు వదిలారు

10. తెలుగు ప్రబంధమే నాటక స్వరూపం కలిగింది కావడం వల్ల నాటకం అవసరం......

11. సంస్కృతంలో నాటకాలు ప్రాజ్ఞులకు దేశి రూపకాలు పామరులకు....

**ఆధునిక నాటక ఆవిర్భావం : పూర్వరంగం:**

**1793** దేశాన్ని మండలాలుగా విభజించి కంపెనీ ప్రభుత్వం పరిపాలనని స్వంతం చేసుకున్నారు.

1799 శ్రీరంగపట్నంలో టిప్పుసుల్తాన్ ఓటమితో ఆంధ్రదేశం ఆంగ్లేయుల వశమైంది. పారసీ భాష నుంచి ఇంగ్లీషుకు మార్పు.

1805 మిషనరీలు, పాఠశాలలు స్థాపించారు – విశాఖపట్నం.

1808 తూర్పు ఇండియా కంపెనీ పాఠశాలలు – ఆంధ్రలో : ఒంగోలు, నర్సాపురం అంతకుముందే 1717లో కడలూరులో, 1718లో బొంబాయిలో, 1720లో కలకత్తాలో.

1814 కాంప్‌బెల్ తెలుగు వ్యాకరణం రాశాడు. ఉదయగిరి కంకట నారాయణయ్య పాఠశాలలో ఆంగ్లోపాధ్యాయుడుగా నియమితుడు కావడం.

1835 Mavanlay 'Minute for the Intruduction of English in Indian Schools" Memorandum to British Parliament.

1835మార్చి బెంటింగ్ – పాఠశాలల్లో ఆంగ్ల బోధన.

1844 హార్డింజ్ ఇంగ్లీషు చదివినవారికి ఉద్యోగాలిస్తాననడం.

1857 మూడు విశ్వవిద్యాలయాలు.

## 1. ఆధునిక నాటక ఆవిర్భావం : మొదటి ఔత్సాహిక నాటక యుగం 1872–1885

**మొదటి తెలుగు నాటకం** : "మంజరీ మధుకరీయము" తొలి తెలుగు నాటకం కాదు. మొదటి తెలుగు నాటకం మంజరీ మధుకరీయమా? అది 1860లో రాయబడిందా?

1. వావిలాల వారి ఉత్తర రామచరితానువాదంలో ఎక్కడా దీని సంగతి ప్రస్తావనకు రాలేదు.

2. కోరాడ నాగేశ్వర శాస్త్రి గారి పీఠికల్లో ఈ

విషయం లేదు.

3. వావిలాల వారు కొక్కొండ అనువాదం గురించి రాస్తూ అంతకుముందే తమ గురువులు వేణీ సంమారం అనువదించారన్నారు (1872కు ముందే).
4. మంజరీ మధుకరీయం 1890లో కొంత బ్భాగం బుధ విధేయనిలో ప్రకటితమయి 1908లో ప్రచురింపబడ్డది.
5. కోరాడ రామకృష్ణ గారు 'ప్రధమాంధ్ర నాటకకర్త' అనే వ్యాసంలో 1960, ఏప్రిల్ – భారతిలో.
6. నాదేళ్ల వారు గాని, ఇండియన్ నేషనల్ థియేట్రికల్ కంపెనీ గాని దీనిని ప్రస్తావించలేదు.

**తొలి ఆధునిక తెలుగు నాటకం:** కొక్కండ వెంకటరత్నం పంతులు గారి 'నరకాసుర విజయ వ్యాయోగం' (1872).

**నాటక రచనా ప్రారంభం** : సామాజిక, రాజకీయ, సాంస్కృతిక నేపథ్యం. భారతదేశంలో సాంస్కృతిక పునరుత్థానం జరుగుతోంది. తొలి నాటక ప్రయోగాలు బెంగాల్‌లో.

**1. కొక్కొండ:**

అందువల్ల 1872లో ప్రచురించబడిన *నరకాసుర విజయ వ్యాయోగమే!* ఆంధ్రభాషా సంజీవనిలో 1871లో, 1907లో మహామహోపాధ్యాయ వ్యాయోగం. మొదటి నాటకమే కాదు – మొదటి అనువాదం – అనువాద విధానం రూపొందిచుకోవాలి –

"పద్యమునకు బద్యంబును / గద్యమునకు గద్యమును దగ జేయబడెన్
హృద్యంబుగ నీ కృతి యం / దాద్యకృతి గాంచినట్టు లర్థులు పొగడన్".
"ఆంధ్రమున రూపకాద్యమిదగుడి' – అంటూ చెప్పారు.

**2. పరవస్తు వేంకట రంగాచార్యులు:**

1872 ప్రాంతాల రాసి 1875లో సకల విద్యాభిర్ధని పత్రికలో *అభిజ్ఞాన శాకుంతలం* 3 అంకాలు ప్రకటించారు. అదే సమయంలో కందుకూరి కూడా! శబ్దాడంబరం లేని కంద, గీత పద్యాలు

వృత్తాలు జటిలం. సంస్కృత భాగం తత్సమయుక్తమైన తెలుగులోకి, ప్రాకృత భాగం దేశ్యాంధ్రంలోకి.

**3. వావిలాల వాసుదేవశాస్త్రి:**

సీజరు చరిత్రము (1875), నందక రాజ్యము (1880), ఉత్తర రామచరిత్రము (1881), మృచ్ఛకటిక (1891).

సి.పి. బ్రౌన్ గారికి గురువులయిన వఠ్యం అద్వైత పరబ్రహ్మశాస్త్రి గారి కూతురు కొడుకు – ముందు సంస్కృతం, ఆంగ్లం, ఆంధ్రం – హైస్కూలు, కాలేజి చదువులకు అధ్యాపకులు – చింతామణి పత్రికకు కార్య నిర్వాహకులు 1881 నుంచి. మొదటి ఆంగ్లానువాదం మొదటి తెలుగు సాంఘిక నాటకం (నందక రాజ్యము).

**4. గురజాడ శ్రీరామమూర్తి:**

ఇంతవరకు వచ్చిన నాటకాల విధానం : సంస్కృత నాటకాల తెనిగింపు అనువాద విధానం, ఆంగ్లనాటకాల తెనిగింపు అనువాద విధానం తొలి స్వతంత్ర నాటకం స్వతంత్ర సాంఘిక నాటకం. 1880 మొదటి బ్భాగంలో కందుకూరి వారి "వ్యవహార ధర్మబోధిని" – ప్రధమాంధ్ర ప్రదర్శన.

**ధార్వాడ నాటక సమాజం:**

తంతుపురస్థ నాటక సమాజం. భీమాచార్య పరినాయకత్వంలో 2 సార్లు ఆంధ్ర పర్యటించింది. గోపీనాథరావు జోషి, రామ్‌భర్‌హాల్‌సిగి, దత్తాత్రేయరావు ధార్వాడ్ మొదటి నటులు. 1880 రాజమండ్రి, 1881 బందరు, గుంటూరు, విశాఖపట్నం. ఏ నాటకాలాడారో తెలియదు. నాటకవిధానం తెలుస్తున్నది.

హిందీలో పెద్దపాక ప్రత్యేకంగా వెయ్యడం రంగు తెరలు రంగస్థలం ఆకర్షణీయంగా – దుస్తులు, ఆభరణాలు పాత్రోచితంగా వచన నాటకాలు సంభాషణలు సహజం – శృంగార, వీర, కరుణ రసాలు సహజ పద్ధతిలో – ప్రౌఢమైన అభినయం ఉచితమైన ఆహార్యం, రుచికరమైన వాచికము, నిర్దుష్టమైన ప్రదర్శన క్రమశిక్షణ టిక్కెట్లు స్త్రీ పాత్రలను పరుషులే! పైకి చుట్టుకుపోయే తెరలు సీనరీలు చెమ్కీ దుస్తులు ముందు లస్టర్లు అద్దళం రంగులు కాకుండా పూత రంగులు, గజానన ప్రార్థన సరస్వతీ ప్రార్థన సూత్రధారుడు – విదూషకుడు సంవాదం నాటకం.

**కందుకూరి వీరేశలింగం:**

ప్రథమ నాటక ప్రయోక్త సమాజ నిర్వాహకుడు మొదటి దర్శకుడు. బ్రాహ్మవివాహం (1880). అరుగుల మీద కూర్చుని చదివారు. పెద్దయ్యగారి పెండ్లి పుస్తము. వ్యవహార ధర్మబోధిని. నా మిత్రులు కొందరును, విద్యార్థులు కొందరు జేరి 1880వ సంవత్సరమున శ్రీ విజయనరగము మహారాజావారి

బాలికా పాఠశాలలో మొదట ప్రయోగించిరి.

4 సంస్కృతానువాదాలు, 4 ఆంగ్లానువాదాలు, 4 ప్రహసనాలు, 4 స్వతంత్ర నాటకాలు + 10 ప్రహసనాలు (ఆంగ్లాన్ని అనుసరించి).

రచనా శైలి సరళ గ్రాంధికం. ఇప్పటికీ ఆయన శాకుంతాలనువాదం గొప్పది (తెలుగులో వచ్చిన 37 అనువాదాలలో).

**కొండుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి:**

పచ్చియప్ప కళాశాలలో ఆంధ్రోపన్యాసకుడు – 31 నాటికలు. అంతకుముందు గుంటూరు మిషను స్కూల్లో ఉపాధ్యాయుడు. అప్పుడే నాటకాలు రాసి ఆడించాడని కొండా వెంకటప్పయ్య గారి స్వీయ చరిత్ర. దాని పేరు గుంటూరు హిందూ నాటక సమాజము – శ్రీరామజననం, సీతా కల్యాణం, ప్రహ్లాద, హరిశ్చంద్ర, యుగంధర విజయము మొదలైనవి.

వచన నాటకాలు – సంచార నాటకరంగం – 1884లో రాజమండ్రిలో శైలి సులభం.

రామచంద్రాపుర అగ్రహారంలో అద్దినూరి శ్రీనివాసరావు గారి ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన నాటకశాల – ద్రౌపదీ వస్త్రాపహరణం – ఓన్లీ ప్రింటెడ్ ప్లే 1896.

ఉత్తర రంగాలను, పూర్వరంగాలను ప్రవేశపెట్టాడు.

**వడ్డాది సుబ్బారాయుడు:**

వసురాయకవి. 7 సంస్కృతానువాదాలు. నటుడు కూడా. వేణీసంహారంలో అశ్వత్థామ. నాటక సమాజ స్థాపకుడు – హిందూ నాటకోజ్జీవన సమాజము (1884).

**నాదెళ్ళ పురుషోత్తమ కవి:**

నేషనల్ థియాట్రికల్ సొసైటీ వారి 32 హిందీ నాటకాలు – దాసాని వెంకటస్వామి నాయుడు గారికి  ఈమని లక్ష్మణస్వామి యిందులో ప్రధాన పాత్రధారి. ఇదే బుట్టయ్య పేట కంపెనీ! యక్షగానాల పద్ధతి. దండకాలు, పాటలు.

భాష – రాజమాత్యులకు పార్శీలజ్జులు గలవి  సేవకులకు తురుష్కము, ముని పురోహితులకు సంస్కృత సమాస భూయిష్టము. ఇతరులకు హిందీ.

తెలుగులో – హరిశ్చంద్ర (1888)  పారిజాతాపహరణము  సారంగధర, ద్రౌపదీ వస్త్రాపహరణము, చంద్రహాసము.

## 2. పద్యనాటక యుగం: (1886–1920):

**ధర్మవరం:**

సరసవినోదిని సభ – చిత్రనళీయంను 1886లో రాశారు – 1887 లో ప్రదర్శించారు – 1894లో ముద్రించారు – బళ్లారి రాఘవ ఆయనకు మేనల్లుడు – కవులకు ప్రాముఖ్యం పెరిగింది – పాటల గిరాకీ వల్ల పాడే నటులు – ఆ రెంటి వల్ల పద్య నాటకం...

28 నాటకాలు రాశారు – 14 మాత్రమే ప్రచురితం – నటుడు, దర్శకుడు, రచయిత, సమాజ నిర్వాహకుడు.

చిత్రనళీయం, విషాద సారంగధర, పాదుక, రోషనారా, శివాజీ ముఖ్యమైనవి.

ప్రాచ్య–పాశ్చాత్య నాటక లక్షణాల సమన్వయం.

నాందీ–ప్రస్తావనలు  అంకాలు – రంగాలు (చిత్రనళీయం: 5 అంకాలు, 32 రంగాలు).

పూర్వరంగం, ఉత్తరరంగం (ఉత్తర రంగం ఒక నటుడు చదువును అని వుంది).

ప్రాసంగికేతివృత్తాలు ఎక్కడో కాని లేవు  సబ్–ప్లాట్స్ ప్రమాలార్జునీయం, ముక్తావళి. ప్రదర్శనా సౌలభ్యం దృష్టిలో ఉంచుకున్నాడు. హంసదౌత్యం ప్రదర్శనలో కష్టం కాక వదిలి పెట్టాడు.

గద్య–పద్య–గేయ సమన్వితాలు. కాని 'గేయాలు' నాటకానికి ఆటంకం అన్నారు.

అన్నింటా కథ ప్రఖ్యాతం – నాయకుడు ప్రఖ్యాతుడు, ఉదాత్తుడు. పాశ్చాత్య నాటకాలలో వలె విషాద నాటకాలలో నాయకుని పతనం.

ఆధునిక విషయాల ప్రస్తావన : పాంచాలీ స్వయంవరం – యువతీ వివాహ ప్రశంస – ప్రమీలా లో స్త్రీ స్వాతంత్ర్యం  చంద్రహాసలో ఉప్పువారి మీద ఉపన్యాసం.

**చిలకమర్తి:**

నాటకకర్త, ఉపన్యాసకుడు, ఉపాధ్యాయుడు, పత్రికాధిపతి, ఏకసంథాగ్రాహి, నవలాకర్త – హరిజన పాఠశాలలో 1909లో – వీరేశలింగం గారి శిష్యుడు – 1889లో ఇమ్మానేని ప్రోద్బలంతో కీచకవధ – గయోపాఖ్యానం 1889 డిశంబరు  పారిజాతాపహరణం 1890  సీతా కల్యాణం 1890 ప్రసన్నయాదవం, చతురచంద్రహాస – హిందూ నాటక సమాజానికి రచయిత – పద్య నాటకానికి ప్రశస్తి తెచ్చాడు – 1946 కి గయోపాఖ్యానం లక్ష ప్రతులు – నాటక సంస్థకు అధ్యక్షుడు.

**గురజాడ అప్పారావు:**

1892లో ప్రదర్శన  1897లో ప్రథమ ముద్రణ  1909లో సంస్కరణ ప్రతి.

**వేదం:**

ఆంధ్రభాషాభిమాని సమాజానికి అధిపతి – సంస్కృతానువాదాలు  స్వతంత్ర నాటకాలు – పాత్రోచిత భాష – కందాడై శ్రీనివాసన్ దుష్యంతుడు.

అనువాదాలు: నాగానందం 1891  అభిజ్ఞాన శాకుంతలం 1896  ప్రియదర్శిని 1909 మాళవికాగ్నిమిత్రం 1919  ఉత్తర రామచరిత్ర 1920  విక్రమోర్వశీయం 1921  రత్నావళి 1921.

స్వతంత్రాలు: ప్రతాపరుద్రీయం 1897, జులై 1901లో ఉషా 1916లో బొబ్బిలియుద్ధం 1897, జనవరిలో పనప్పాకం శ్రీనివాసాచార్యులు గారి 'శివాజీ'.

1895 లో కోలాచలం సుఖమంజరీ పరిణయం (పృథ్వీరాజు, రాణీ సంయుక్తల కథ మార్చి రాశారు). ప్రతాపరుద్రీయం గురించి గురజాడ:.... సాహిత్యాత్మక దేశభక్తిపూరిత కల్పిత వాతావరణాన్ని నేర్పుతో" సృష్టించాడు. "కాని నాటకంలోని చరిత్రకి చిత్రణం మాత్రం అభూతకల్పన. అసంభావిత విషయాలు సారస్వత కట్టుబాట్లను, లైసెన్సును అతిక్రమిస్తున్నాయి".

**కోలాచలం:**

28 నాటకాలు 4 ప్రహసనాలు సుమనోరమసభ బళ్లారి రాఘవ చారిత్రక నాటక పితామహుడు 1897-1907 సుల్తానా చాంద్‌బీ, రామరాజు చరిత్రము, శీలాదిత్య, మైసూరు రాజ్యభివృద్ధి - రామరాజు చరిత్రము: ఫాల్ ఆఫ్ విద్యానగర్ (8 చారిత్రకాలు), 16 పౌరాణికాలు, 5 భారత నాటకాలు, ఇతరాలు ప్రదర్శన యోగ్యము + సాహిత్య గౌరవము రెండూ ఉన్న రచనలు. నాటకోచితంగా మలుచుకోవడంలో దిట్ట - 1905లో నాటకశాల నిర్మాణం - బహు భాషావేత్త.

**తిరుపతి వేంకట కవులు:**

దివాకర్ల తిరుపతి శాస్త్రి - చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి.

18 నాటకాలు 3 సంస్కృతానువాదాలు 11 పౌరాణికాలు 2 ఇతిహాసాలు 2 సాంఘికాలు ప్రహసనాలు తెలుగు నుడికారం వ్యావహారిక సంవాదశైలికి దగ్గరగా ఉండే పద్యం భావస్ఫోరకం - రౌద్ర, వీర, కరుణ రసాలు అధికం - పాత్రపోషణ ఆదర్శవంతం - తెలుగు జీవితపు పోకడలు (బావామరుదులు) - అతి మానవీయ విషయాలను చూపడంలో నేర్పు.

జాతీయ స్ఫూర్తి - పదలాలిత్యం - భావగాంభీర్యం - రసబంధురత్వం - పాండవ నాటకాలు.

**బలిజేపల్లి లక్ష్మీకాంతం:**

గుంటూరు ఫస్ట్ కంపెనీ - చలనచిత్ర రచయిత - నటుడు కూడా - బుద్ధిమతీ విలాసం, సత్యహరిశ్చంద్రీయము (1912), ఉత్తర రాగశం (1910), సాత్రాజితీయము - హరిప్రసాదరావు - కొండా, బలిజేపల్లి మొదలైనవారు.

**పానుగంటి:**

నర్మదా పురుకుత్సీయము (1900)

**సురభి నాటక సమాజాలు:**

సంజీవరావు - కృష్ణాజీ, రామోజీ, వెంకోజీ, గోవిందరావు, చినరామయ్య.

**వృత్తి నాటక సమాజాలు: (1894-1912)**

హిందూ నాటక సమాజము, బాలభారతీ నాటక సమాజం - మైలవరం/బెజవాడ, సీతారాంజనేయ నాటక సమాజం, ఏలూరు (మోతే).

**సంచార నాటక సమాజాలు:**

రామవిలాస సభ, తెనాలి (1921) రామవిలాస సభ, చిత్తూరు ఇండియన్ డ్రమెటిక్ కంపెని (1915) బందరు త్రిపురారిభట్ల వీరరాఘవ స్వామి, గోవిందరాజుల, పెద్దిభట్ల, మాధవపెద్ది, మాస్టర్ అంజి, స్థానం.

## 3. ఉద్యమ యుగం (1920-1943):

రాజకీయోద్యమాలు: జాతీయోద్యమం, ఆంధ్రోద్యమం

సాంఘికోద్యమాలు: 1. సంస్కరణోద్యమం - మద్యపానం, వరకట్నం, వేశ్యాలోలత్వం.

2. భావ విప్లవవాదం - సాంప్రదాయక ప్రతిఘటన, స్త్రీ పురుష సంబంధాలు.

సాహిత్యోద్యమాలు: 1. భావ సంబంధి - కాల్పనిక, అభ్యుదయ (వాస్తవికోద్యమం)

2. భాషా సంబంధి - గ్రాంధిక, వ్యావహారిక.

నాటకోద్యమాలు: 1. వృత్తి - కాంట్రాక్టు, సంచార.

2. జౌత్సాహిక - ప్రయోగ సంబంధి, భావ సంబంధి, భాషా సంబంధి.

ప్రయోగ సంబంధి - నాటకం, నాటిక

నాటిక - హాస్య, పాత్ర ప్రధాన నాటికలు, సంఘటన ప్రధాన నాటికలు.

భావసంబంధి - పట్టణ సమస్యలు, పల్లెల సమస్యలు

భాషా సంబంధి - గ్రాంధికం, వ్యావహారికం.

**సమాంతర నాటక రంగం (ప్యారలల్ థియేటర్):**

జాతీయోద్యమ నాటకాలు : దామరాజు - గాంధీ విజయము, నవయుగారంభము, పాంచాలీ పరాభవము (1920-1921).

శ్రీపాద కృష్ణమూర్తి - తిలకు మహారాజ నాటకము (1921), గాంధీ విజయ ధ్వజ నాటకము.

సీతారామయ్య - స్వరాజ్యధ్వజము (1921).

బుద్ధివరపు పట్టాభిరామయ్య - మాతృదాస్య విమోచనము (1924).

జంధ్యాల అయ్యావార శాస్త్రి - ఆలీ ప్రభుత్వాల నిర్బందం (1921)

సంస్కరణోద్యమ నాటకాలు : కాళ్లకూరి - చింతామణి (1921), వరవిక్రయం (1923), మధుసేవ (1926).

ఉద్యమ నాటకాలు : జాతీయోద్యమం ఆంధ్రోద్యమ నాటకాలు.

పద్య నాటకం : కాంట్రాక్టు నాటకాలు, సంచార నాటకాలు.

వచన నాటక పునరావిర్భావం : రాజమన్నారు

కాల్పనికోద్యమం : విశ్వనాథ, చలం, దువ్వూరి రామిరెడ్డి, చింతా దీక్షితులు, స్వామి శివశంకర, చట్టి చిన పూర్ణయ్య పంతులు, ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ, కాశీనాధుని నాగేశ్వరరావు.

నాటికలు : నోరి – భారతావతరణం (1923)

రాజమన్నారు – ఏం మగవాళ్లు (1926)

విశ్వనాథ కవిరాజు – దొంగాటకం (1926)

నార్ల – 1928

భమిడిపాటి – హాస్యనాటికలు 1921 నుంచి

సఖి – ప్రతిభ

## 4. రెండవ ఔత్సాహిక నాటక యుగం: వాస్తవిక యుగం 1944–60 : రచయితల యుగం:

ఆంధ్ర నాటక కళాపరిషత్తు, ప్రజా నాట్యమండలి, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రయోగాత్మక రంగస్థలం, లిటిల్ థియేటర్, కొప్పరపు సుబ్బారావు, కొండముది గోపాలరాయశర్మ.

వెంకటగిరి అమెచ్యూర్స్, ఆత్రేయ, పినిశెట్టి, అనిసెట్టి.

సుంకర–వాసిరెడ్డి, ప్రజానాట్యమండలి.

రసన సమాఖ్య – డి.వి. నరసరాజు.

ప్రజానాట్యమండలి – షేక్ నాజరు

బుచ్చిబాబు, గోపీచంద్, ఇతర నాటక రచయితలు

## 5. పోటీ నాటక యుగం : 1960–80 : నట దర్శక యుగం:

| | | |
|---|---|---|
| పరిషత్తులు | : | ఎల్.కె.ఎన్., రాఘవ కళాపరిషత్తు... ఎన్నో. |
| ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘ్ | : | నాట్య విద్యాలయం : అబ్బూరి |
| రంగస్థల విద్య | : | ఆంధ్ర విశ్వవిద్యాలయం నాటక విభాగం |
| నట–దర్శకుల ప్రాముఖ్యం | : | కె. వెంకటేశ్వరరావు, కొడాలి ఆదిశేషయ్య, రామచంద్రకాశ్యప్, డి.వి. నరసరాజు. |
| రచయితలు | : | బెల్లంకొండ రామదాసు, అవసరాల సూర్యారావు (పంజరం), భమిడిపాటి రాదాకృష్ణ (కీర్తిశేషులు), |

గొల్లపూడి మారుతీరావు, ప్రఖ్యా శ్రీరామమూర్తి
(కాళరాత్రి, ఫణి).

యన్.ఆర్. నంది – మరోమొహంజదారో (1964)
రావిశాస్త్రి – నిజం (1965)
గణేశ్‌పాత్రో – అసురసంధ్య, కొడుకుపుట్టాల, పావలా
యండమూరి – రుద్రవీణ, చీమకుట్టిన నాటకం, డామిట్
కొర్రపాటి – యధాప్రజా
అత్తిలి కృష్ణారావు – తూర్పు రేఖలు
కొడాలి గోపాలరావు – ఛైర్మన్

## 6. సమకాలీన నాటకరంగం : 1981 – 2000 : దర్శకుల యుగం

పరిషత్తులు – పోటీలు
నాటక పోటీలు
విశ్వవిద్యాలయాలలో రంగస్థల కళల బోధన – ప్రదర్శన
ప్రభుత్వ రిపర్టరీ
ప్రముఖ ప్రయోగాలు : అత్తిలి కృష్ణారావు : తూర్పు రేఖలు / టామీ టామీ
సత్యానంద్ : బొమ్మలాట
నా॥ శర్మ : దొరా! నీ సావు మూడింది కాయితం పులి విశ్వశాంతి
భరణి : గోగ్రహణం
ఆకెళ్ల సత్యనారాయణ : పెద్దబాలశిక్ష
వీధి నాటక ప్రయోగాలు: ఊరేగింపు, టామీ టామీ / యుగసంధ్య
గోగ్రహణం, పెద్దబాలశిక్ష

## 7. 21వ శతాబ్దంలో సరికొత్త రీతులు:

నాటక పరిషత్తుల ప్రభావం
విశ్వవిద్యాలయాలు – నాటకాలు
ప్రభుత్వం – నాటకాలు
వీధి నాటకం – స్థితిగతులు

**ఈనాటి నాటకరంగ అవసరాలు:**

1. వృత్తి నాటకరంగం - రిపర్టరీల ఆవశ్యకత
2. రంగస్థలాల నిర్మాణం
3. స్త్రీ పాత్రధారులు
4. ప్రభుత్వం - నాటకరంగం